# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 11, ఫిబ్రవరి 2026




## భూ బాధితులకు పరిహారం చెక్కు అందజేత

*** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**నస్పూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

జిల్లాలోని క్యాతనపల్లి మీదుగా చేపట్టిన జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన బాధితులకు పరిహారం అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్యతో చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్యాతనపల్లి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన 19 మందికి చెందిన 1 కోటి 32 లక్షలు 70 వేల 382 రూపాయల చెక్కును వెంకటస్వామి, రజితలకు అందించడం జరిగిందని తెలిపారు.



### సమర్థవంతమైన ఎన్నికల నిర్వహణకు

## ప్రత్యేక చర్యలు

*** జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ నేపథ్యంలో సమర్థవంతమైన ప్రక్రియ నిర్వహణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.హరిత తెలిపారు. మంగళవారం జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలోని వార్డుల పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు, పోలింగ్ సిబ్బంది ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ సరలిని వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లాలోని మున్సిపాలిటీలలో పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రాజు తదితరులు పాల్గొన్నారు.





## క్రమశిక్షణ, నిబద్ధతతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

**★ జిల్లా ఎస్పీ నితిక పంత్**

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

కాగజ్‌నగర్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తతతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్ ఆదేశించారు. రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని లారీ చౌక్ సమీపంలోని బి.ఎం.ఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు.ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ, చట్టబద్ధమైన విధుల నిర్వహణపై స్పష్టమైన సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గుంపులుగా తిరగడం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరింపులకు పాల్పడే చర్యలను కఠినంగా అరికట్టాలని సూచించారు.సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాలలో అదనపు బలగాలను నియమించిన నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల దూరంలో 163 బీఎన్ఎస్ఎస్ అమల్లో ఉన్నందున నలుగురికి మించి గుమికూడకుండా పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రజలు భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. డ్యూటీ ముగిసే వరకు ఎవరూ విధి స్థలాన్ని విడిచిపెట్టరాదని, పోలింగ్ అనంతరం ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే సమయంలో ప్రత్యేక భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ సమన్వయంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

### మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు

## సర్వం సిద్ధం

**✪ మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**నస్పూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన పోలింగ్ నిర్వహణకు జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 60 డివిజన్లకు గాను 265 పోలింగ్ కేంద్రాలు, బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులకు గాను 68 పోలింగ్ కేంద్రాలు, చెన్నూర్ మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 36 పోలింగ్ కేంద్రాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులకు గాను 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు మిగతా 2లో..

## సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**✤ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

బంజారాల ఆరాధ్య దైవం, ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జయంతి ఏర్పాట్లపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ బంజారా మిగతా 2లో..



# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**(మొదటిపేజీ తరువాయి)**

చేయడం జరిగిందని తెలిపారు. ఒక బృందానికి 1 పి.ఓ., 1 ఎ.పి.ఓ., 3 ఓ.పి.ఓ.ల చొప్పున రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా అధికారుల బృందాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్‌లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జోనల్, నోడల్ అధికారులు, పి.ఓ.లు, ఎ.పి.ఓ.లు, ఓ.పి.ఓ.లు, వీడియో, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెల్, ఇతర ఎన్నికల సంబంధిత సిబ్బందిని నియమించి, అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థుల తరఫున నియమించబడిన పూర్తి స్థాయి ఏజెంట్ల సమన్వయంతో తప్పుడు ఓట్ల పోలింగ్‌ను నివారించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ రోజున వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సమన్వయంతో భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల వ్యాసార్థం నిబంధన అమలులో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉండే అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు లభించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

సమాజానికి మార్గదర్శకుడని, ఆయన జయంతి వేడుకలను గౌరవప్రదంగా నిర్వహించడం అందరి బాధ్యతని తెలిపారు. ఈ నెల 18న జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా వేడుకలు జరపాలని సూచించారు. తండాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి కనీస సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం సేవాలాల్ జయంతి ఉత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మట్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, బంజారా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## కేవైసీపై ప్రజలకు అవగాహన కార్యక్రమం



**జన్నారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

జన్నారం మండలం రోటిగూడ గ్రామంలో కేవైసీ పై ఆర్బిఐ కౌన్సిలర్ వేల్పుల రవీందర్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారుల భద్రత కోసం సైబర్ మోసాల బారిన పడకుండా ఆర్బిఐ పలువిధాలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం ప్రతి బ్యాంకు ఖాతాదారులు కేవైసీ పూర్తిగా అలాగే సరైన సమయంలో అప్డేట్ చేసుకోవడం తప్పనిసరి అని తెలిపారు. బ్యాంకు ఖాతా నిజమైన వ్యక్తి దేనా అనే విషయాన్ని నిర్ధారించేందుకు చేసే ప్రక్రియను కేవైసీ అంటారని వివరించారు. ఇందులో ఆధార్, పాన్, ఫోటో, చిరునామా, మొబైల్ నెంబర్ వంటి వివరాలు ఉంటాయని తెలిపారు. బ్యాంకు ఖాతా తెరిచేటప్పుడు ప్రతి బ్యాంక్ వేరువేరుగా వెరిఫికేషన్ చేయడం తప్పనిసరని ఒకసారి కేవైసీ చేస్తే సరిపోతుందని అన్నారు. ఈ కేవైసీ లో సెంట్రల్ కేవైసీ ఒకసారి చేస్తే 14 అంకెల సీకేవైసీ నెంబర్ వస్తుందని ఇది ఏ బ్యాంకులో అయినా ఉపయోగపడుతుందని వివరించారు. ఒకవేళ చిరునామా కానీ మొబైల్ నెంబర్ మారినప్పుడు గాని కొన్ని సంవత్సరాల తర్వాత గాని ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం రీ కేవైసీ తప్పనిసరని సూచించారు. కేవైసీ చేయించడం వల్ల బ్యాంకు ఖాతా సురక్షితంగా ఉంటుందని అలాగే మొబైల్ బ్యాంకింగ్ సేవలు, పెన్షన్, సబ్సిడీ, ప్రభుత్వ పథకాల డబ్బులు సకాలంలో ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. దీనివల్ల సైబర్ మోసాలు, నకిలీ ఖాతాలు తగ్గి మీ డబ్బుకు పూర్తి భద్రత లభిస్తుందని వివరించారు. ఒకవేళ కేవైసీ పూర్తి లేకపోతే ఏటీఎం సేవలు,యూపీఐ సేవలు నిలిచిపోతాయని అలాగే ప్రభుత్వ డబ్బులు ఖాతాలోకి రాకపోవచ్చు అని బ్యాంకు ఖాతా కూడా తాత్కాలికంగా ఫ్రీజ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే మీ ఏటీఎం, పాస్ బుక్, చెక్ బుక్ అలాగే ఓటిపి ఎవరికి ఇవ్వకూడదని, మీ ఖాతాలో డబ్బులు వేసి తీసుకుని ఇస్తే మీకు కమిషన్ ఇస్తామని అన్న మాటలు నమ్మకండి అని, అపరిచితుల కోసం మీ ఖాతా ఉపయోగించవద్దని సూచించారు. అలాగే కేవైసీ పేరుతో వచ్చే ఫోన్ కాల్స్ అసలు నమ్మకూడదు అని బ్యాంక్ ఎప్పుడు ఫోన్ ద్వారా కేవైసీ చేయవద్దని తెలిపారు. మీ డబ్బులు మీ చేతుల్లో ఉండాలంటే కేవైసీ ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని తెలిపారు.

## కేకే ఓసీపీ క్యాంటీన్‌ను సందర్శించిన జీఎం ఎన్. రాధాకృష్ణ

### - ఉద్యోగులతో కలిసి భోజనం చేసిన జీఎం



**మందమర్రి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

మందమర్రి ఏరియా కేకే ఓసీపీని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ గురువారం సందర్శించారు. ఉద్యోగుల సౌకర్యార్థం లంచ్ బ్రేక్ సమయంలో కేకేఓసీపీ క్యాంటీన్‌లో భోజనాల ప్రారంభం సందర్భంగా ఆయన క్యాంటీన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎం ఉద్యోగులతో కలిసి భోజనం చేసి, క్యాంటీన్‌లో అందిస్తున్న ఆహార నాణ్యత, రుచి, పరిశుభ్రత ప్రమాణాలను నిరంతరం కట్టుదిట్టంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉద్యోగుల ఆరోగ్యం సింగరేణి యాజమాన్యానికి అత్యంత ప్రాధాన్యమని, అందుకు అనుగుణంగా క్యాంటీన్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేకే ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, మేనేజర్ కె. రామరాజు, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడే పోలింగ్.. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం




**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా క్యాతన్ పల్లి మున్సిపాలిటీలోని 22 వార్డ్ ల్లో నేడు పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నారు. పట్టణంలోని సింగరేణి క్లబ్‌లో మంగళవారం ఎన్నికల సామాగ్రి ని పంపిణీ చేశారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు 45 పోలింగ్ కేంద్రాలను మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటు చేశారు. ఒక బృందానికి 1 పి.ఓ., 1 ఎ.పి.ఓ., 3 ఓ.పి.ఓ.ల చొప్పున రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా అధికారుల బృందాలను కేటాయించారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్‌లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, తో పాటు బ్యాలెట్ బాక్స్ లను ఉంచేందుకు స్ట్రాంగ్ రూమ్ తో పాటు ఓట్ల లెక్కింపు కేంద్రాని ఏర్పాటు చేశారు.ఎన్నికల నిర్వహణ కొరకు జోనల్, నోడల్ అధికారులు, పి.ఓ.లు, ఎ.పి.ఓ.లు, ఓ.పి.ఓ.లు, వీడియో, స్టాటిస్టిక్స్ సర్వేలెన్స్ బృందాలు, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, మీడియా సెల్, ఇతర ఎన్నికల సంబంధిత సిబ్బందిని నియమించి, అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించారు. బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థుల తరఫున నియమించబడిన పూర్తి స్థాయి ఏజెంట్ల సమన్వయంతో తప్పుడు ఓట్ల పోలింగ్ ను నివారించేందుకు చర్యలు తీసుకోన్నట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 మంది ఓటర్లకు మించకుండా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు, పోలింగ్ రోజున వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ సమన్వయంతో భద్రతా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల వ్యాసార్థం నిబంధన అమలులో ఉంటుందని, రాజకీయ పార్టీలు, పోటీలో ఉండే అభ్యర్థులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నిబంధనలు పాటించనట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లి, బిడ్డ క్షేమం

**తిర్యాని, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

తిర్యాని మండలంలోని పంగిడి గ్రామానికి చెందిన మాడావి భీంబాయి అనే గర్భిణీ మహిళకు సోమవారం ఆకస్మికంగా ప్రసవ నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 కు కాల్ చేయగా . సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెను గిన్నెధరి ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే అంబులెన్స్ లో మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవానంతరం తల్లి, శిశువులను 108 సిబ్బంది గిన్నెధరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో ఉంచారు. ప్రస్తుతం ఇద్దరూ పూర్తిగా క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సురేష్, పైలట్ పి దినేష్ ల సమయస్ఫూర్తి, సేవాభావాన్ని స్థానికులు అభినందించారు.

## కార్మికుల జీతాల కోసం చెక్కుపై సంతకం

**కెరమెరి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**



నూతనంగా ఎన్నికైన కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు మంగళవారం తన మొదటి చెక్కుపై సంతకం పెట్టారు. ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న కార్మికుల జీతాల కోసం చెక్కుపై మొదటి సంతకం చేసి కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పారిశుధ్యం పనుల్లో కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. అందుకే తన మొదటి చెక్కును కార్మికుల జీతాల కోసం కేటాయించమన్నారు. తమ పాలనలో పారిశుద్ధ్యానికి మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. పారిశుధ్య విషయంలో ప్రజలు తమ దృష్టికి నేరుగా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి గణేష్, కారోబార్ గడ్డల వెంకన్న, జీపి కార్మికులు తదితరులు ఉన్నారు.

## సీఎం కప్ పోటీల్లో ఎంజేపీ విద్యార్థుల ప్రతిభ

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**




సీఎం కప్ పోటీల్లో ఆసిఫాబాద్ మండలంకు చెందిన ఎంజేపీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సుకన్య మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడా పోటీలలో ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు కబడ్డీ పోటీల్లో ప్రతిభను కనబర్చి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. సిర్పూర్ యు మండలంలో జరిగిన సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న వైష్ణవి టీం అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ తో పాటు పిఈటి ఫౌజియా అభినందించారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి కె. కార్తీషా

## ఎరువుల యాప్‌పై అవగాహన

**చింతలమానేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

ఎరువుల పంపిణీలో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై మండలంలోని బాలాజీ అనుకోడ రైతు వేదికలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి కె కార్తీషా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డీలర్లు మరియు రైతులకు యాప్ పనితీరుపై ప్రత్యక్షంగా వివరించారు. రైతులు ఇకపై ఎరువుల కోసం దుకాణాల వద్ద గంటల కొద్దీ వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, తమ ఫోన్ ద్వారానే ముందస్తుగా బుక్ చేసుకోవచ్చని తెలిపారు. డీలర్లు కూడా స్టాక్ మరియు విక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయడం ద్వారా పంపిణీ ప్రక్రియ వేగవంతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, ఎరువుల డీలర్లు మరియు రైతులు పాల్గొన్నారు.



గుడ్లగూబను సంరక్షణలోకి తీసుకున్న అటవీ శాఖ సిబ్బంది

## అరుదైన గుడ్లగూబను రక్షించిన అటవీ అధికారులు

**కౌటాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

కౌటాల అటవీ ప్రాంతంలో గాయపడిన అరుదైన గుడ్లగూబను వ్యాయామనికి వెళుతున్న క్రమంలో స్థానికుడు పందిర్ల శ్రీనివాస్ గుర్తించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సెక్షన్ ఆఫీసర్ తులసీదాస్, బీట్ ఆఫీసర్ శ్రీదేవి వెంటనే స్పందించి, ఇంచార్జ్ ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ గారి సూచనల మేరకు గాయపడిన పక్షిని వెటర్నరీ హాస్పిటల్‌లో తగిన చికిత్స అందించారు. ఎఫ్ ఆర్ ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాగజ్‌నగర్ డివిజన్ అటవీ ప్రాంతంలో మొత్తం ఏడు రకాల గుడ్లగూబ జాతులు ఉన్నాయని తెలిపారు. ఈ పక్షిని ఇంగ్లీష్‌లో బార్న్ ఓల్ (చంద్రముఖ)గుడ్లగూబగా పిలుస్తారని వివరించారు. గుడ్లగూబను కాపాడడంలో సహకరించిన పందిర్ల శ్రీనివాస్‌ను అటవీ శాఖ అధికారులు అభినందిస్తూ, వన్యప్రాణులు మరియు వాటి ఆవాసాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బివో రవీనా, వాచర్లు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**జన్నారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

జన్నారం మండల సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీని సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా లకావత్ నందు నాయక్, ప్రధాన కార్యదర్శిగా భూక్య సదాసింగ్, కోశాధికారిగా నూనావత్ భగవాన్ దాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా బోడ రవి నాయక్, భూక్య సంతోష్, సంయుక్త కార్యదర్శిగా జాదవ్ సుదాం నాయక్, జర్పుల ధర్మానాయక్, కార్యదర్శిగా లావుడ్య రమేష్, అలాగే 15 మంది ముఖ్య సలహాదారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



# పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**లక్షెట్టిపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

2వ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో కమిషనర్ అన్వేష్ తో కలిసి ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాలను సందర్శించి సామాగ్రి పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఈ నెల 11వ తేదీన ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్‌లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టి, సామాగ్రిని, సిబ్బందిని సురక్షితంగా కేటాయించిన ప్రకారం పోలింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగే విధంగా సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందని, ఈసారి ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖతో పాటు అటవీ, ఆబ్కారీ శాఖ సిబ్బంది సమన్వయం చేసుకుని ఎన్నికల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లేబర్ కోడ్లను రద్దు చేయాలి: 12న దేశవ్యాప్త సమ్మె

**- సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ**

**నస్పూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) పిలుపునిచ్చింది. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ 1, ఎస్సార్పీ 3 గనులపై నిర్వహించిన గేట్ మీటింగ్ లో వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం వల్ల కార్మికుల హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న చట్టాలను కేంద్రం నీరుగార్చుతోందని ఏఐటీయూసీ ప్రతినిధి కందికట్ల వీరభద్రయ్య, ఐఎన్టీయూసీ నాయకులు జెట్టి శంకర్రావు, సీఐటీయూ నేత శ్రీనివాస్, టీబీజీకేఎస్ కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఐఎఫ్టీయూ నాయకులు శ్రీనివాస్ విమర్శించారు. కొత్త కోడ్ల అమలుతో ఎనిమిది గంటల పని దినం 12 గంటలకు పెరుగుతుందని, గ్రాట్యూటీ, బోనస్ వంటి ప్రయోజనాలు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కనీసం నిరసన తెలిపే సమ్మె హక్కును కూడా హరిస్తూ కార్మికులను కట్టుబానిసలుగా మార్చేందుకు కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని ఎండగట్టేందుకు ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులంతా స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ముస్కె సమ్మయ్య, ఎస్ కె బాజీ సైదా, అఫ్రోజ్ ఖాన్, ఏనుగు రవీందర్ రెడ్డి, జీవన్ జోయల్, గరిగె స్వామి, భూపాల్ రెడ్డి, చంద్రశేఖర్, పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, సాదుల భాస్కర్, బ్రహ్మానందం, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత పశు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం

**హాజీపూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

మంగళవారం పెద్దంపేట గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని మండల పశు వైద్య అధికారి డాక్టర్ హారికతో కలిసి స్థానిక సర్పంచ్ జాడి వెంకటేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్య అధికారి డాక్టర్ హారిక మాట్లాడుతూ పాడి రైతులు పశుగ్రాసాల పెంపకం, దూడల పెంపకం, లింగ నిర్ధారణ వీర్యం గురించి పాడి రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాడి గేదెలకు, పశువులకు, గొర్రెలకు, మేకలకు వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భకోశం ఎదగకపోవడంతో కొన్ని పశువుల్లో మొదటి ఎద వయసు వచ్చినా సరే ఎదకు రాకుండా ఉంటాయన్నారు. గర్భకోశం ఎదగకపోవడం సైతం ఒక కారణం కావచ్చన్నారు. పశువులు ఎదకు రాకపోతే వైద్యులకు చూపించి గర్భకోశం ఎదుగుదల పరీక్షలు చేయించి.. తగిన చికిత్సలు చేయించాలన్నారు. కొన్ని పశువులు నెల, రెండు నెలలు, మూడు నెలలు, ఆరు నెలలు చూడు గర్భస్రావాలు జరుగుతాయని.. దీనికి గర్భకోశ వ్యాధులు కారణం కావచ్చని వివరించారు. ఈ వైద్య శిబిరం 50 పాడి పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాడిపెల్లి కవిత రవీందర్, పశువైద్యాధికారి డాక్టర్ భూమన్న, గోపాలమిత్ర సూపర్వైజర్ ఏ. రవి గోపాలమిత్రలు క్రిష్ణమూర్తి, అభిలాష్, వార్డు సభ్యులు పొట్టాల లక్ష్మి శ్రీనివాస్, పశు వైద్య సిబ్బంది, గ్రామస్తులు, పాడి రైతులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ హారిక, సర్పంచ్ వెంకటేష్

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**- మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్. అనిత**

**జన్నారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

జన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అలాగే ఉప కేంద్రంలోని వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్. అనిత అన్నారు. మంగళవారం నాడు జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికంగా సందర్శించి వైద్యులు వైద్య సిబ్బందితో వైద్య ఆరోగ్య కార్యక్రమాల పైన సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, వ్యాక్సినేషన్ కార్యక్రమం వ్యాక్సిన్ నిలువలను ప్రతి బుధవారం శనివారం వ్యాక్సినేషన్ కార్యక్రమాలను వందశాతం పూర్తి చేయాలని, సరైన సమయంలో టీకాలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య కార్యక్రమాల టార్గెట్లపై వైద్య సిబ్బందితో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఉప కేంద్రం పరిధిలో వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని వారికి కేటాయించిన గ్రామాల్లో సందర్శనలు చేయాలని ఇంటింటికి తిరిగినప్పుడు తల్లులు గర్భవతులు వృద్ధులు, చిన్న పిల్లలతో మాట్లాడటం వారికి వైద్య ఆరోగ్య కార్యక్రమాల గురించి తెలియజేయాలని, అలాగే ముఖ్యంగా వాతావరణ మార్పులతో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని కీటక జనిత వ్యాధులైన దోమలు కుట్టడం ద్వారా వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, గ్రామ పంచాయతీ సర్పంచుల సహకారంతో ముందస్తు చర్యల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే పాటించడం చేయాలని, అదేవిధంగా అసంక్రమణ వ్యాధుల్లో భాగంగా జీవనశైలిలో మార్పుల ద్వారా వచ్చే



వ్యాధులు 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ పరీక్షలు చేయాలని డయాబెటిస్ రక్తపోటు బిపి క్యాన్సర్ లాంటివి తొందరగా గుర్తించడము చికిత్సలు అందించడం అవగాహన కలిగించడం చేయాలని అదే విధంగా క్షయ నియంత్రణలో భాగంగా మారుమూల ప్రాంతాలలో మొబైల్ ఎక్స్రే ద్వారా పరీక్షలు చేస్తున్నట్లు తెలియజేశారు ముఖ్యంగా ఆరోగ్య అవగాహన శిబిరాలను పెట్టాలని సూచించారు. మారుమూల ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమ శ్రీ, వైద్య సిబ్బంది సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు, డిపిఓ ప్రశాంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



యువకుడిని సన్మానించి అభినందిస్తున్న జిఎం విజయభాస్కర్‌రెడ్డి

## ప్రభుత్వ కొలువు సాధించిన యువకునికి సన్మానం

**తాండూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన పడాల రాకేష్ ను మంగళవారం బెల్లంపల్లి ఏరియా జిఎం విజయభాస్కర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ, సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంథాలయంలో నిత్యం పట్టుదలతో చదివి, ఆర్మీ ఉచిత శిక్షణ, సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ గా ఎంపీక కావడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువతి, యువకులు గ్రంథాలయాన్ని, ఉచిత శిక్షణ తరగతులు, క్రీడ మైదానాన్ని సద్వినియోగం చేసుకోని ఉద్యోగ, ఉపాధి రంగాలలో స్థిరపడాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాజమల్లు, డీజీఎం (ఐఈడి) ఉజ్వల్ కుమార్, బెహోర, డీజీఎం (సివిల్) మదీనా బాషా, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా, పర్సనల్ హెచ్ఓడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

## పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులకు గాను 28 పోలింగ్ కేంద్రాలు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డులకు గాను 85 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని రకాల వసతులు కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద బిడ్డలు ఉన్నత చదువులు చదువుకోవాలి

**ఉట్నూర్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :**

పేద బిడ్డలు ఉన్నత చదువులు చదువు కోవాలని మాస్ సంస్థ జిల్లా ఇంచార్జి నవీన్ అన్నారు. జైనూర్ గ్రామానికి చెందిన చిలారి శృతి కి ఉన్నత చదువు కోసం మాస్ సంస్థ తరుపున మంగళవారం ఉట్నూర్ లో పది వేళ రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నవీన్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పిలుపైన పే బ్యాక్ టు ది సొసైటీ అనే సిధాంతం మీద మాస్ సంస్థ గత ఆరు సంవత్సరాలుగా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో రవి, శంకర్, రాజు, పద్మ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందిస్తున్న మాస్ సంస్థ జిల్లా ఇంచార్జి పెళ్లి నవీన్

## పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11న జరగనున్న పోలింగ్ ప్రక్రియలో మున్సిపల్ పరిధిలో ఓటు హక్కు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత గల ఉద్యోగులు పోలింగ్ రోజున ప్రత్యేక సాధారణ సెలవు సద్వినియోగం చేసుకుని ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.



తహసిల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## బుగ్గ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానాన్ని తాండూర్ జిపిలోకి మార్చాలి

**తాండూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

బుగ్గ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానాన్ని తాండూర్ గ్రామ పంచాయతీ పరిధిలోకి మార్చాలని బిఆర్ఎస్ నాయకులు కోరారు. తాండూర్ తహసిల్దార్ జ్యోత్స్న ను మంగళవారం బిఆర్ఎస్ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తాండూర్ గ్రామపంచాయతీలోని కర్శలఘట్టం గ్రామ శివారులో బుగ్గ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం ఉందన్నారు. కానీ బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామంలో కొనసాగుతున్నదన్నారు. రెవెన్యూ అధికారులు రికార్డులను పరిశీలించి బుగ్గ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానాన్ని తాండూర్ గ్రామ పంచాయతీలోకిమార్చే విధంగా ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, నాయకులు ముహూర్కర్ దత్తాత్రేయరావు, ఎలుక రాంచందర్, భీమ లింగయ్య, బోనగిరి, చంద్రశేఖర్, మాసాడి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళను సద్వినియోగం చేసుకోవాలి

**ఉట్నూర్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :**



నిరోద్యోగులు జాబ్ మేళను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పి ఓ యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం మండలంలోని కె బి కాంప్లెక్స్ వైటీసీ లో ఏర్పాటు చేసిన జాబ్ మేళ్లలో హాజరై అయన మాట్లాడుతూ నిరోద్యోగులు ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 16 ప్రముఖ కంపెనీ యాజమాన్యం, ఆరు ట్రేనింగ్ ఏజెన్సీ కంపెనీ వారు పాల్గొని వారి కంపెనీలో 312 మంది విద్యార్థులు హాజరు కాగా 133 మంది కి ఉద్యోగ అవకాశాలు లభించింది. ఈ కార్యక్రమంలో ఏపి ఓ రఘునాథ్, డి డి అంబాజీ, ఏసీఎమ్ఓ జగన్, డి యం జి సి సి సందీప్, పిసా జిల్లా కో ఆర్డినేటర్ వసంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు 20 తేదీలోగా పత్తిని విక్రయించాలి

**తాండూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

జిన్నింగ్ మిల్లులో ఏర్పాటుచేసికాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) కొనుగోలు కేంద్రాలలోఈనెల 20వ తేదీలోగా రైతులు పత్తిని విక్రయించాలని బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 పత్తి సీజన్‌కు సంబంధించి ఎం.ఎస్.పి కింద పత్తి కొనుగోలు 20వ తేదీ వరకు మాత్రమే నిర్వహించబడుతుందన్నారు. రైతులు ఈ విషయాన్ని విషయం గమనించి పత్తిని సకాలంలో విక్రయించాలని సూచించారు.

## అందరూ ఎరువుల బుకింగ్ సెల్‌ఫోన్‌లో బుక్ చేసుకోవాలి

**దహెగాం, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :**

దహెగాం మండలంలోని గిరవెల్లి రైతు వేదికలో మంగళవారం నాడు ఏ ఈ వో సుష్మిత గ్రామ రైతులకు సెల్ ఫోన్లో ఎరువుల బుకింగ్ ఎలా చేయాలో అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎరువుల గురించి ఎక్కడికి వెళ్ళవలసిన అవసరం లేదు అని మన సెల్ ఫోన్ లో ఫర్టిలైజర్ అప్ ని డౌన్లోడ్ చేసుకోవాలని అప్ ని ఆక్టివ్ చేసి అందులో ఎరువులను బుకింగ్ చేసుకోని కావలసిన చోట తీసుకోవచ్చని తెలిపారు. ఏ ఈ వో తో పాటు రైతులు ఉన్నారు.



# పోలీసు అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల విధులను నిర్వర్తిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశించారు. జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో బుధవారం జరగనున్న ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర బ్రీఫింగ్ (దిశా నిర్దేశం) చేశారు. ఎన్నికల సమయంలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణ, చట్టబద్ధమైన విధుల నిర్వహణపై స్పష్టమైన సూచనలు చేశారు. మంగళవారంఆసిఫాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలికలు, జెడ్పి ఎస్ఎస్ ఉర్దూ పాఠశాల, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల బాలురలో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించి డ్యూటీలో కేటాయించబడిన పోలీస్ అధికారులు, సిబ్బందికి డ్యూటీ పరంగా సూచనలు చేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉన్నందున, నలుగురికి మించి వ్యక్తులు గుమికూడకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎస్హెచ్ఓ బాలాజీ వరప్రసాద్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న జిల్లా ఎస్పీ నితిక పంత్



## సీఎం కప్ పోటీల్లో గురుకుల విద్యార్థినుల జోరు

### 17 మంది రాష్ట్రస్థాయికి ఎంపిక

సారంగాపూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

నిర్మల్‌లోని వాసవి వరల్డ్ పాఠశాలలో ఫిబ్రవరి 7 నుండి 9 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో సారంగాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు. వివిధ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థినులు తమ సత్తా చాటి పతకాల పంట పండించారు. జావలిన్ త్రో, కిక్ బాక్సింగ్, బాక్సింగ్ విభాగాల్లో ముగ్గురు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించగా.. క్యారమ్స్, కిక్ బాక్సింగ్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో వెండి పతకాలు వరించాయి. జావలిన్ త్రో, కిక్ బాక్సింగ్, బాక్సింగ్, బాల్ బ్యాడ్మింటన్, హ్యాండ్ బాల్ పోటీల్లో రాణించిన 17 మంది విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతలను, వారికి శిక్షణనిచ్చిన పీఈటీ సుస్మిత, పీడీ సుప్రియలను కళాశాల ప్రిన్సిపల్ బి. సంగీత అభినందించారు. విద్యార్థినుల ప్రతిభపై వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులు

సారంగాపూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

నిర్మల్ మున్సిపాలిటీ ఎన్నికల విధుల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మంగళవారం వీరికి ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నియమ నిబంధనలపై అధికారులు దిశానిర్దేశం చేశారు. అనంతరం వారికి ఎన్నికల సామాగ్రిని అప్పగించారు. విధుల్లో ఎలాంటి పొరపాట్లు దొర్లినా వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. శిక్షణ అనంతరం ఉపాధ్యాయులు ఎన్నికల సామాగ్రితో తమకు కేటాయించిన వార్డులకు బయలుదేరి వెళ్లారు.

## మార్పగూడ జీపీలో ఉచిత టీబీ నిర్ధారణ శిబిరం

నార్నూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

నార్నూర్ మండలం మార్పగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇలియాస్ నగర్‌లో మంగళవారం టీబీ నిర్ధారణ ఎక్స్‌రే వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ.. టీబీ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి నివారించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కుమ్రా జన్నాబాయి రాహుల్, ఉప సర్పంచ్ అబ్జాలా ఖాన్, హెల్త్ సూపర్ వైజర్ చౌహాన్ చరణ్ దాస్, ఎస్టీఎస్ లక్ష్మణ్, రేడియోగ్రాఫర్ అరుణ్ కుమార్, దయానంద్, ఎంఎల్ హెచ్‌పి ప్రియాంక, ఏఎన్ఎం విమల, హెల్త్ అసిస్టెంట్ ఆడే దినేష్, అంగన్వాడీ టీచర్ సురేఖ, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.





పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

## పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

కాగజ్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 11వ తేదీ(బుధవారం) జరగనున్న పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులకు గాను 28 పోలింగ్ కేంద్రాలు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డులకు గాను 85 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి నీడ, కుర్చీలు, త్రాగునీరు, భోజన వసతి కల్పించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు, సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం...

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సిద్ధం చేశారు.. బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఎంపిక చేసిన ఎన్నికల సిబ్బంది తరలివచ్చారు. ఆర్డీఓ లోకేశ్వర్ రావు, తహశీల్దార్ రియాజ్ లు కలసి ఎన్నికల సామగ్రి పంపిణీని పర్యవేక్షి ంచారు. సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రిని అందజేశారు. అనంతరం సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక వాహనాల్లో బయలుదేరారు.జిల్లాలో 50 వార్డులు.. 113 పోలింగ్ కేంద్రాలుకుమురంభీమ్ జిల్లాలోని రెండు మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. 2 మున్సిపాలిటీలకు సంబంధించి 50 వార్డులు ఉండగా, 113 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, 264 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 65,132 మంది జిల్లా వ్యాప్తంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

### - కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్థానిక టీటీడీసి కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరిశీలించారు. ఎన్నికల విధులకు హాజరైన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పలు సూచనలు చేస్తూ, సామగ్రి పంపిణీ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల విధుల్లో అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సులు, పేపర్ సీల్స్, స్టేషనరీ కిట్‌లను స్వీకరించే సమయంలోనే క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది కేటాయించిన వాహనాల్లో సకాలంలో కేంద్రాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం డైరీలు, రిజిస్టర్లు, సీల్ చేసిన బ్యాలెట్ బాక్సులను నిబంధనల ప్రకారం స్వీకరించేలా రిసెప్షన్ కౌంటర్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు హనుమంతు నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## బజార్‌హత్నూర్ తపాలా కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఉమ్మడి జిల్లా అధికారి

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని తపాలా కార్యాలయాన్ని ఆదిలాబాద్ ఉమ్మడి డివిజన్ తపాలా అధికారి గుంపు స్వామి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తపాలా శాఖలోని వివిధ పథకాలు, ప్రజలకు ఉపయోగపడే స్కీమ్‌ల గురించి మండలంలోని ప్రతి గడపకూ సమాచారం చేరవేయాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, స్మాల్ సేవింగ్స్, ఆర్డీ, ఎస్బీ ఖాతాలతో పాటు ఆడపిల్లల భవిష్యత్తు కోసం రూపొందించిన 'సుకన్య సమృద్ధి యోజన' పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టెనో వెంకటేష్, ఎంఓ మునీర్, బిపిఎం భాగ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల మాత శిశు ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్యాధికారులతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు, బాలింతల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గర్భిణీలు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు పోషక ఆహారం, మందులు అందించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు సమయానుసారంగా అందించవలసిన టీకాలను తప్పనిసరిగా వేయాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలు అందించాలని, అవసరం మేర సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు దిలావర్‌పూర్ విద్యార్థులు

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో దిలావర్‌పూర్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని మండల విద్యాధికారి సదానందం తెలిపారు. ఈ నెల 7 నుండి 9 వరకు నిర్వహించిన పోటీల్లో ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 600 మీటర్ల రన్నింగ్‌లో మనితేజ, రన్నింగ్, ట్రైక్లాన్, లాంగ్ జంప్‌లో సిద్ధు, లాంగ్ జంప్‌లో చరణ్, కబడ్డీలో నవనీత, మనోరంజని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఉద్యోగాల సాధనలో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అంబాజీ, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపీ వంశీకృష్ణ పుట్టినరోజు వేడుకలు

మందమర్రి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త

మందమర్రి పట్టణంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు, యువ నాయకుడు ఎంపీ గడ్డం వంశీకృష్ణ పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బి1 వద్ద కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న గడ్డం వంశీకృష్ణ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైడిమల్ల నర్సింగ్, ఇషాక్, రాజ్ కుమార్, వేముల శ్రీనివాస్, కిరణ్, శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నీరటి వెంకటేష్, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, జావీద్, ఒజ్జ గణేష్, మేరుగు సతీష్, సాయికిరణ్, ధనుక్ రాజేష్, మధుకర్, ప్రదీప్, రహీం, మహేష్, రిత్విక్, పార్థు, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బినామీ మాస్టర్లు వేస్తే కఠినచర్యలు తప్పవు

**- ఎంపీడీఓ బిఎస్.ప్రవీణ్ కుమార్**

బెజ్జూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

బెజ్జూర్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించారు. ముందుగా కుంటాల మానపల్లి, లంబాడిగుడా, బెజ్జూరు మరియు సులుగుపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను ఏపీఓ రాజన్న, సంబంధిత టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. లేబరు మాస్టర్లు తనిఖీ చేయగా బెజ్జూరు గ్రామంలో 159 మంది లేబర్కు డిమాండ్ ఇవ్వగా 39 మంది మాత్రమే హాజరయ్యారని మిగతా వారికి ఆబ్సెంట్ వేసినట్లు తెలిపారు. దినసరి కూలీ 307రూపాయలు పడే విధంగా ఎలా పనులు చేయాలో కొలతల వివరాలు తెలియజేశారు. బినామీ మాస్టర్లు వేసినట్లైతే ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేట్లు అందరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజమైన కూలీలు నష్టపోకుండా ఉండడానికి సరాసరి కూలి పనులు చేయుటకు వర్క్ సైట్ ఫెసిలిటీస్ కల్పించుటకు సంబంధిత పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



కూలీలకు సూచనలు చేస్తున్న ఎంపీడీఓ



## సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలపై సమన్వయ సమావేశం

నార్నూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఈ నెల 18న జిల్లా కేంద్రంలో అధికారికంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, డీడీ జాదవ్ అంబాజీ, బంజారా సమాజ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు రాథోడ్ భీంరావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోత్ గజానంద్ నాయక్, జనరల్ సెక్రటరీ వినాయక్ రావ్ చౌహన్, గౌరవ అధ్యక్షుడు జాదవ్ కృష్ణ నాయక్, అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జై సింగ్ రాథోడ్ పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు హిరలాల్ రాథోడ్, రాథోడ్ గణేష్, మానజీ, ఆడే సురేష్, జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, అడ్వకేట్ జగన్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే మున్సిపల్ ఎన్నికల పోలింగ్

### చెన్నూరు మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 107 మంది పోటీ

### పురపీఠం దక్కించుకునేందుకు అన్ని ఆయుధాలు వాడిన పార్టీలు

### పురపోరులో రెండవ సారి ఓటు వినియోగించుకోనున్న ఓటర్లు

చెన్నూరు టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా చెన్నూరు మున్సిపాలిటీలో 2వ మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 2021 లో చెన్నూరు మున్సిపాలిటీకి మొదటి సారి ఎన్నికలు జరగగా అప్పుడున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుంది. నేడు రెండోసారి మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను 159 మంది అభ్యర్థులు పోటీ చేశారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో 107 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. 18 వార్డులలో మొత్తం ఓటర్ల సంఖ్య 19903 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

### దిలావర్‌పూర్ తొలి గ్రామసభ విజయవంతం

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:



దిలావర్‌పూర్ గ్రామ పంచాయతీలో మంగళవారం నిర్వహించిన మొదటి గ్రామసభ విజయవంతంగా ముగిసింది. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఈ సభలో సుదీర్ఘంగా చర్చించారు. గ్రామంలో డ్రైనేజీల నిర్మాణం, మంచినీటి సదుపాయాల కల్పన, పందుల నివారణ చర్యలు, పారిశుద్ధ్య కార్యక్రమాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాల్దే అక్షర అనిల్ మాట్లాడుతూ.. గ్రామంలోని అన్ని వార్డుల్లో ఇప్పటికే పారిశుద్ధ్య పనులు చేపట్టామని, దశలవారీగా అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుకేష్, ఈవో మహేందర్, వార్డు సభ్యులు అనిల్, శ్రీకాంత్, హరుణ్, ముఖేష్, నడ్పిముత్యం, భూమేష్, రవి, మేఘన, శోభ, లక్ష్మి, నీరజ, గంగామణి, గ్రామస్థులు పాల్గొన్నారు.